


www.aakshitha.com

People's voice

# అక్షిత

జాతీయ దినపత్రిక

AKSHITHA NATIONAL DAILY

# తెలంగాణ దిక్సూచి

శనివారం | 22 | నవంబర్ | 2025 | పేజీలు: 08




ఆదెమ్మ ఫిర్యాదుకు స్పందించిన కలెక్టర్

తండాలోని సమస్యలకు చెక్

నెల్లికల్ చెంచువాని తండాకు కదిలిన అధికార యంత్రాంగం

తమ సమస్యల పరిష్కారానికి కలెక్టర్ తమ వద్దకే వచ్చినందుకు సంతోషంతో కృతజ్ఞతలు తెలిపిన చెంచులు




# చెంచుల చెంతకే

## కలెక్టర్ ఇలా త్రిపాఠి

మిర్యాలగూడ/నాగార్జున సాగర్, అక్షిత ప్రతినిధి : ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి సీరియస్ గా ప్రజల వద్ద నుండి ఫిర్యాదులు స్వీకరిస్తున్నారు. ఇంతలో నల్గొండ జిల్లా, తిరుమలగిరి సాగర్ మండలం, నెల్లికల్ చెంచు వాని తండాకు చెందిన ఆదెమ్మ ఒక పిటీషన్ ను జిల్లా కలెక్టర్ కు సమర్పించింది. అందులో ప్రధానంగా తమ తండాలో ఆధార్ కార్డులు, వివిధ ధ్రువపత్రాలు లేనందున తమ తాండవాసులందరూ ప్రభుత్వ పథకాలు అందుకోలేకపోతున్నామని,మారుమూల గిరిజన ప్రాంతంలో ఉండే తమకు ప్రభుత్వ లబ్ధి అందటం లేదని ఉంది. ఈ విషయాన్ని సావధానంగా పరిశీలించిన జిల్లా కలెక్టర్ ఒక చెంచు మహిళ సుదూర ..మిగతా 2లో



## ట్యాబ్ ఎంట్రీలో వ్యత్యాసం ఉండొద్దు

### ధాన్యం కొనుగోలు కేంద్రం తనిఖీ

### కలెక్టర్ విజయేందిర బోయి



మహబూబ్ నగర్, అక్షిత ప్రతినిధి : హన్వాడ మండల కేంద్రంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి శుక్రవారం తనిఖీ చేశారు. కొనుగోలు కేంద్రంలో రైతులతో మాట్లాడి సమస్యలు ఏమైనా ఉన్నాయా తెలుసుకున్నారు ధాన్యం తేమ శాతంను పరీక్షించారు. నిర్ణీత ..మిగతా 2లో



## మత్స్యకారులకు తోడుంటా

### మత్స్యకారుల సంక్షేమమే ధ్యేయం

### అన్ని వర్గాలకు సముచిత స్థానం

### కొల్లాపూర్ లో ఘనంగా మత్స్యకార దినోత్సవం

### మంత్రులు జూపల్లి, శ్రీహరి, ఎంపీ మల్లు రవి, ఈటల రాజేందర్‌లతో కలిసి నీలం మధు ముదిరాజ్

### వేలాదిగా హాజరైన మత్స్యకారులు

పటాన్‌చెరు, అక్షిత ప్రతినిధి : మత్స్యకారుల సంక్షేమానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ నీలం మధు ముదిరాజ్ అన్నారు. శుక్రవారం ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం సందర్భంగా కొల్లాపూర్ నియోజకవర్గ కేంద్రంలోనీ రాజా వారి బంగ్లా ప్రాంగణంలో ఏర్పాటు చేసిన మహాసభ కార్యక్రమానికి ..మిగతా 2లో

## పేదోడి సొంతింటి కల నెరవేర్చు

### ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య



వలిగొండ/అక్షిత న్యూస్ : పదేళ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వానికి సాధ్యం కాని పేదోడి సొంతింటి కలను.. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన రెండేళ్లలోనే నెరవేర్చి చూపించిందని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య పేర్కొన్నారు. శుక్రవారం వలిగొండ మండలం నర్సాపురం గ్రామంలో వాటర్ ఫిల్టర్ ను ప్రారంభోత్సవం చేశారు. అనంతరం లబ్ధిదారులు చల్ల లావణ్య ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ కార్యక్రమంలో ..మిగతా 2లో

## మత్స్యకారులకు తోడుంటా



**మొదటి పేజీ తరువాయి...**

మంత్రులు జూపల్లి కృష్ణారావు, వాకిటి శ్రీహరి, పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్, మల్లు రవితో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రులు, నీలం మధు మాట్లాడుతూ మత్స్యకారుల దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించడానికి కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. త్వరలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో సమావేశం ఏర్పాటు చేసి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన బీసీ కులగణన ద్వారా బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల చట్టం కోసం అసెంబ్లీలో తీర్మానం చేసినా విషయాన్ని గుర్తు చేశారు. కొందరు అడ్డంకులు సృష్టించి బీసీ రిజర్వేషన్ల ప్రక్రియను తాత్కాలికంగా అడ్డుకున్నారని కానీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం రిజర్వేషన్లు అమలు చేయడానికి న్యాయపోరాటం కొనసాగిస్తుందని స్పష్టం చేశారు. రాబోయే సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ పక్షాన 42 శాతం టికెట్లు బీసీలకు ఇచ్చేందుకు కాంగ్రెస్ పార్టీ సంసిద్ధంగా ఉందన్నారు. చిరకాలంగా ముదిరాజుల డిమాండ్ అయిన బీసీ డీ నుంచి బీసీ ఏ లోకి చేర్చడానికి ప్రయత్నాలు కొనసాగుతున్నాయని వెల్లడించారు. 50 సంవత్సరాలు నిండిన మత్స్యకారులకు పెన్షన్ సౌకర్యం కల్పించాలని ఇప్పటికే ముఖ్యమంత్రి రేవంత్ దృష్టికి తీసుకుని పోవడం జరిగిందని పేర్కొన్నారు. త్వరలో అందరి పెద్దలతో కలిసి ముఖ్యమంత్రి రేవంత్ ను కలిసి మన డిమాండ్లను సాధించుకుందామని తెలిపారు. మన సంక్షేమం కృషి చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి మనమంతా మద్దతుగా నిలబడాల్సిన అవసరం ఉందన్నారు. వచ్చే స్థానిక ఎన్నికల్లో అందరూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు మద్దతు పలికి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సభాధ్యక్షులు పెబ్బేటి మల్లికార్జున్, కాంగ్రెస్ నాయకులు పగిడాల శ్రీనివాసులు, మాజీ ఎంపీపీ భయ్యా వెంకటస్వామి, నాయకులు సుంకరబోయిన మహేష్, వాకిటి ఆంజనేయులు, చెన్న రాములు, కృష్ణయ్య,కేతురి వెంకటేష్,గాలెన్న,స్థానిక ప్రజాప్రతినిధులు, జిల్లా మత్స్యకారుల సంఘాలు, వేలాది మత్స్యకారులు తదితరులు పాల్గొన్నారు.

## పేదోడి సొంతింటి కల నెరవేర్పు



**మొదటి పేజీ తరువాయి...**

పాల్గొని పట్టుబట్టలు పెట్టి, యాటపోతును కానుకగా ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఆలేరు నియోజకవర్గంలో నిర్మాణ దశలో ఉన్న ఇందిరమ్మ ఇండ్ల పనులను త్వరితగతిన పూర్తి చేసి రాష్ట్రంలో ఆలేరును ఫస్ట్ ప్లేస్ లో నిలుపుతామని తెలిపారు. డబుల్ బెడ్రూం ఇండ్లు కట్టిస్తామని బీఆర్ఎస్ పదేళ్లుగా మోసం చేస్తే.. కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లు కట్టించి పేదోడికి గూడు కల్పించిందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# చెంచుల చెంతకే కలెక్టర్ ఇలా త్రిపాఠి

**మొదటి పేజీ తరువాయి...**

ప్రాంతం నుండి నల్గొండకు వచ్చి సమస్యలను చెప్పడంపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి నేరుగా నెల్లికల్ చెంచు వాని తండాకే వెళ్లి చెంచు తండావాసుల సమస్యలు పరిష్కరించాలని నిర్ణయించారు. వెంటనే నాగార్జున సాగర్ శాసనసభ్యులు కుందూరు జయవీర్ రెడ్డితో మాట్లాడి చెంచులు సమస్యల పరిష్కారానికి నెల్లికల్ చెంచు వాని తాండకి వెల్దామని, అందుకు సమయం కేటాయించాలని కోరారు. అందుకు ఎంఎల్ఏ జయవీర్ రెడ్డి అంగీకరించడంతో శుక్రవారం ఉదయం 8 గంటలకే జిల్లా కలెక్టర్ , జిల్లా అధికారులతో సహా శాసనసభ్యులు కుందూరు జయ వీర్ రెడ్డితో కలిసి నెల్లికల్ చెంచుతాండకి చేరుకున్నారు. ఉదయమే తమ తండాకు వచ్చిన జిల్లా కలెక్టర్, ఎంఎల్ఏలను చూసి చెంచు ప్రజలు సంతోషంతో స్వాగతం పలికారు. చెంచు వాని తాండ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు, వాటి పరిష్కారానికి జిల్లా కలెక్టర్ సావధానంగా విన్నారు. అంతేకాక సమస్యల పరిష్కారానికి సైతం మార్గాలు సూచించారు. తమ తండాలో కొంతమందికి ఆధార్ కార్డులు లేవని, ఆధార్ కార్డులు ఉన్నవారికి అప్డేషన్ లేనందున తాము ఎలాంటి పథకాలకి అర్హులం కాకుండా పోయామని, తాగునీటి బోరు మరమ్మతు చేయించాలని, పిల్లలు ఎక్కువగా ఉన్న వారికి ప్రభుత్వం ఇస్తున్న 6 కేజీల బియ్యం సరిపోవడం లేదని, అంత్యోదయ అన్న యోజన కింద 32 కిలోల బియ్యం ఇవ్వాలని, కొంతమందికి రేషన్ కార్డులు లేవని, పెండింగ్లో ఉన్నాయని, కొందరికి ఉపాధి హామీ జాబ్ కార్డులు లేవని, తమ చెంచుల నుండే ఆశ, అంగన్వాడి, ఏఎన్ఎం లాంటి వారిని నియమించాలని, ఎలాంటి నెట్ వర్క్ లేనందున అత్యవసర సమయాలలో సమాచారం చేరవేయడం కష్టంగా ఉందని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వివిధ శాఖల అధికారులతో వారి శాఖల ద్వారా అమలు చేసే పథకాల గురించి ముందుగా చెంచులకు వివరించే ఏర్పాటు చేశారు. డిఆర్డిఓ శేఖర్ రెడ్డి, గృహనిర్మాణ శాఖ పిడి రాజ్ కుమార్ ,జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాస్, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ రమేష్, పంచాయతీ రాజ్, అటవీ శాఖల ద్వారా చెంచుల కోసం అమలు



చేసే పథకాలను కులంకషంగా చెంచులకు వివరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సరైన ధ్రువపత్రాలు లేకుంటే ముఖ్యంగా ఆధార్, అప్డేషన్, కులము, పుట్టిన తేదీ ధ్రువపత్రాల వంటివి లేని కారణంగా నెల్లికల్ చెంచు వాని తాండ చెంచులు ప్రభుత్వ పథకాలను అందుకోలేకపోతున్నారని తాండకు చెందిన ఆదెమ్మ ప్రజావాణిలో తన దృష్టికి తీసుకొచ్చిందని, సమస్యల పరిష్కారానికి చెంచులు నల్గొండకు వచ్చి ఇబ్బందులు ఎదుర్కోకూడదన్న ఉద్దేశంతో జిల్లా అధికారులందరిని తీసుకొని తానే శాసన సభ్యులతో సహా చెంచు తాండకు వచ్చినట్లు కలెక్టర్ తెలిపారు. అన్ని ధృవపత్రాలు ప్రతి ఒక్కరు కలిగి ఉండాలని, అందులో ఆధార్ ముఖ్యమని, ప్రతి పథకానికి ఆధార్ అనుసంధానం అవసరం ఉంటుందని, ముఖ్యంగా పెన్షన్లు పొందేవారు మూడు నెలలకు మించి పెన్షన్ తీసుకోకుండా ఉండకూడదని, అలాగే భూమి సాగు చేసుకుంటున్న వారు భూమిని వదిలేసి వెళ్లకుండా నిరంతరం సాగు చేసుకుంటూ ఉండాలని, అలాగే కొత్తగా అటవీ భూముల సాగు చేయొద్దని, ప్రభుత్వం అన్ని రకాల పథకాలను అమలు చేస్తుందని,చెంచులు ప్రభుత్వం అమలు చేసే వివిధ పథకాలను సద్విని చేసుకోవాలని,చెంచుతాండలో ఉన్న ఖాళీలన్నింటిని భర్తీ చేస్తామని, ఉపాధి హామీ కింద జాబ్ కార్డులు ఇవ్వడంతో పాటు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని, పెన్షన్లు లేనివారు పెన్షన్లకు దరఖాస్తు చేసుకోవాలని, ఆడ శిశువుల విక్రయాలు, బాల్య వివాహాల వంటి దూరాచారాలకు దూరంగా ఉండాలని, ఆరోగ్య సేవలకు ప్రైవేటు ఆసుపత్రికి వెళ్ళవద్దని, ప్రభుత్వాసుపత్రిలోనే వైద్యం చేయించుకోవాలని, రోగం ముదిరాక ప్రభుత్వ ఆసుపత్రులకు రాకుండా ముందే రావాలని, తిరుమలగిరి సాగర్ లోనే డాక్టర్, గ్రామంలోనే ఆశ, అంగన్ వాడి ఉంటారని వారి సేవలనుఉపయోగించుకోవాలని చెప్పారు. తాండవాసుల కోరినట్లుగా తక్షణమే కమ్యూనికేషన్ కోసం ఎయిర్టెల్, లేదా బిఎస్ఎన్ఎల్ నెట్వర్క్ సేవలను ఏర్పాటు చేస్తామని, తండాలో గ్రామపంచాయతీ భవనం, అంగన్వాడి కేంద్ర ం ఇతర ప్రభుత్వ సంస్థలకు సంబంధించి భవనాల నిర్మాణానికి చర్యలు తీసుకుంటామని, తాండవాసులందరికీ శాశ్వత ఆధార్ కార్డులు ఇవ్వడమే కాకుండా, ఇదివరకే ఉన్న కార్డులలో తప్పులు ఉంటే సరి చేస్తామని తెలిపారు. నాగార్జున సాగర్ శాసనసభ్యులు కుందూరు జయవీర్ రెడ్డి మాట్లాడుతూ నెల్లికల్ చెంచు తండా ప్రజల సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో పరిష్కరించేందుకు అధికారులు చెంచు తాండకే రావడం సంతోషమని, చెంచులకు సంబంధించిన అన్ని సమస్యలను పరిష్కరించాలని కోరారు. తాగునీటి బోర్ మోటర్ మరమ్మతు చేయించాలని, అలాగే ఇతర సమస్యలన్నింటిని పరిష్కరించడంపై దృష్టి సారించాలన్నారు. మిర్యాలగూడ సబ్ కలెక్టర్, స్థానిక సంస్థల ఇన్చార్జ్ అదనపు కలెక్టర్ నారాయణ అమిత్ మాట్లాడుతూ నెల్లికల్ చెంచు తండా ప్రజల సమస్యలను తీర్చేందుకు ప్రత్యేకించి ఆధార్, మీ–సేవ అప్డేషన్స్ ,ఆధార్ కార్డు లేని వారికి ఆధార్ ఇవ్వడం వంటి సమస్యల పరిష్కారానికి అధికారులందరితో తాండకు రావడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా తండాలో 72 మంది ఆధార్ అప్డేషన్ చేయగా, 21 మందికి కొత్త ఆధార్ కార్డులను ఇస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, శాసనసభ్యులు ఆధార్, మీసేవ, ఇతర సేవలకు సంబంధించిన శిబిరాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ స్థాయి అధికారులు,మండలాధికారులు ,ప్రజా ప్రతినిధి తదితరులు పాల్గొన్నారు.

# ట్యాబ్ ఎంట్రీలో వ్యత్యాసం ఉండొద్దు

**మొదటి పేజీ తరువాయి...**

తేమ, తాలు, మట్టి లేకుండా నాణ్యతా ప్రమాణాలు ఉన్న ధాన్యం కొనుగోలు చేయాలని అన్నారు. కొనుగోలు కేంద్రంలో ధాన్యం వివరాలు,ట్యాబ్ ఎంట్రీ గురించి కలెక్టర్ అడిగి ఇప్పుడు 2514 బస్తాల ధాన్యం ఉంది. ట్యాబ్ ఎంట్రీ 1566 బస్తాలకు పూర్తి అయిందని కొనుగోలు కేంద్రం నిర్వాహకులు తెలిపారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని తూకం వేసిన వెంటనే మిల్లులకు తరలించాలని కలెక్టర్



ఆదేశించారు. రవాణా పరంగా రైతులకు ఎలాంటి ఇబ్బందులు ఉండవని, కొనుగోలు తర్వాత కేంద్రం నిర్వాహకులదే బాధ్యత అని,రైతులు మిల్లుకు వెళ్ళే అవసరం లేదని కలెక్టర్ స్పష్టం చేశారు. ఆటోమేటిక్ ప్యాడి క్లీనర్ లను వినియోగించు కుంటున్నారా?కలెక్టర్ అడిగారు. ఆటోమేటిక్ ప్యాడి క్లీనర్ లకు కొద్దిగా రిపేరింగ్ చేయాల్సి ఉందని కేంద్రం ఇంచార్జి తెలుపగా ఆటోమేటిక్ ప్యాడి క్లీనింగ్ పరిశీలించి వెంటనే రిపేరింగ్ చేయించాలని ఆదేశించారు. కలెక్టర్ వెంట రెవెన్యూ అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్, ఆర్డిఓ నవీన్ తదితరులు ఉన్నారు.

# పత్రాలు లేకుంటే వాహనాలు సీజ్





### కట్టుదిట్టంగా వాహనాల తనిఖీలు

### మద్యం సేవించి వాహనాలు నడిపితే ఉపేక్షించేది లేదు

### ఎస్పీ డా.జి.జానకి షర్మిల హెచ్చరిక

**నిర్మల్, అక్షిత ప్రతినిధి :** నిర్మల్ జిల్లా వ్యాప్తంగా పోలీసులు వాహన తనిఖీలను మరింత కట్టుదిట్టం చేసినట్లు జిల్లా ఎస్పీ డా.జానకి షర్మిల ఐపీఎస్ తెలిపారు. డ్రైవింగ్ లైసెన్స్, ఆర్‌సీ, ఇన్సూరెన్స్, పొల్యూషన్ సర్టిఫికేట్ వంటి వాహనానికి సంబంధించిన తప్పనిసరి పత్రాలు వాహనదారులు తమ వద్ద ఉంచుకోవడం ఎంతో ముఖ్యమని తెలిపారు. ఈ పత్రాలు లేని వాహనాలను పోలీసులు సీజ్ చేయడంతో పాటు, సంబంధిత వాహనదారులపై చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని స్పష్టం చేశారు. జిల్లాలో ఇటీవల చోటుచేసుకుంటున్న రోడ్డు ప్రమాదాల నేపథ్యంలో, మద్యం సేవించి వాహనం నడపడం తీవ్ర నేరమని, అలాంటి వారిపై ఎట్టి పరిస్థితు ల్లోనూ ఉపేక్ష చూపబోమని ఎస్పీ హెచ్చరించారు. మద్యం సేవించి డ్రైవింగ్ చేస్తూ పట్టుబడితే కేసులు నమోదు చేసి కోర్టు ద్వారా శిక్షలు, జరిమానాలు విధించబడుతాయని హెచ్చరించారు.



# మత్స్యకారుల ఐక్యత వర్ధిల్లాలి

### దేశాయిపేట ముదిరాజ్ సంఘంలో జెండా ఆవిష్కరణ



**వరంగల్, అక్షిత బ్యూరో:** ప్రపంచ మత్స్య కార్మికుల దినోత్సవాన్ని పురస్కరించుకుని వరంగల్ ముదిరాజ్ సంఘం దేశాయిపేట భవనంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. వరంగల్ నగర ముదిరాజ్ సంఘం అధ్యక్షులు బయ్య స్వామి ముదిరాజ్ ముఖ్య అతిథిగా హాజరై జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ముదిరాజ్ సమాజ అభివృద్ధికి అందరూ ఏకమవ్వాలని, విద్య, ఉపాధి రంగాల్లో సమాన అవకాశాలు కల్పించాలని, ముదిరాజ్ యువత ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో దేశాయిపేట ముదిరాజ్ సంఘం అధ్యక్షులు విప్ప సుధాకర్ ముదిరాజ్, ఉపాధ్యక్షులు సంగినేని రాజు, శ్రీనివాస్, ఆర్గనైజర్ విప్ప సుధాకర్, సారయ్య, రాజన్ బాబు, బయ్య రాజు, ముత్యాల బాబు, సృజన్, అనిల్, లక్కరాజు, రాకేష్, సతీష్, బిక్షపతి, రవి, కిషన్, వెంకటేష్, కుమారస్వామి, సుధాకర్, విప్ప రాజు, ఎస్.రాజు తదితరులు పాల్గొన్నారు

# మల్లన్నపాలెంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల

**ఖమ్మం/అక్షిత బ్యూరో :** ఖమ్మం జిల్లా ముదిగొండ మండలం మల్లన్నపాలెం గ్రామంలో ముదిగొండ సొసైటీ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు డిసిసి అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ధాన్యం దిగుబడి ఎలా ఉంది అని రైతులను అడిగి తెలుసుకున్నారు.రైతులు అహర్నిశలు కష్టపడి పండించిన ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణలో సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నార న్నారు.రైతులకు న్యాయమైన మద్దతు ధర సమాయానికి కొనుగోలు పారదర్శక వ్యవస్థ అందించేందుకు



ప్రభుత్వం అత్యంత ప్రాధాన్య తనిస్తోందని పేర్కొన్నారు.ఏ గ్రేడ్ రకానికి రూ.2389, సాధారణ రకానికి రూ.2369 మద్దతు ధర కల్పిస్తుందని సన్నాలకు రూ.500 బోనస్ ఇస్తుందని చెప్పారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొమ్మినేని రమేష్ బాబు పిఎసిస్ అధ్యక్షులు తూపాకుల యాలగొండ స్వామి బుల్లేట్ బాబు వనం బాబు భద్రారెడ్డి ధర్మానాయక్ పుల్లారెడ్డి కోలేటి నాగేశ్వరరావు చిలకల రామకృష్ణ షేక్ రహీంతుల్లా చిన్న పుల్లయ్య కోలేటి జానికిరామ్ నంజాల ఉపేందర్ నోముల నాగేశ్వరరావు పందిరి అంజయ్య బాబు రామ్ రెడ్డి వద్దే మాధవరావు మహేష్ ఏలూరు హనుమంతరావు చిలకల ఉపేందర్ చిలకల నాగేశ్వరరావు కోలేటి శ్రీనివాసరావు కొండయ్య కసినబోయిన శ్రీను చిలకల కొండ మూర్తి నాగరాజు ఏనబోయిన బ్రహ్మం అమరబోయిన వెంకన్న లేల్ల లింగయ్య వ్యవసాయ అధికారులు సొసైటీ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన 58వ జాతీయ గ్రంధాలయ వారోత్సవాలు

### గ్రంధాలయ వారోత్సవాల్లో నిర్వహించిన పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతుల ప్రధానం





**మేడ్చల్, అక్షిత ప్రతినిధి :**ద్యార్థులు ప్రతిరోజు చదువుకొని కొత్త పదాలు నేర్చుకుని జ్ఞానాన్ని విస్తరించుకోవాలని మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా గ్రంధాలయ ఛైర్మన్ బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శుక్రవారం మేడ్చల్ లోని జిల్లా గ్రంధాలయ శాఖ కార్యాలయంలో 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ముగింపు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా కార్యనిర్వాహణ అధికారిణి కాంతమ్మ మాట్లాడుతూ గ్రంథాలయాలు విజ్ఞానానికి ప్రధాన కేంద్రాలని పేర్కొన్నారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ అనేక దేశాల గ్రంథాలయాలను సందర్శించి, రాజ్యాంగాలపై లోతైన అధ్యయనం చేసి భారత రాజ్యాంగాన్ని రూపొందించారని గుర్తు చేశారు. మహనీయుల జీవితచరిత్రలు చదవడం ప్రతి ఒక్కరి జ్ఞాన విస్తరణకు దోహదం చేస్తుందని తెలిపారు. అనంతరం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బొంగునురి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ గ్రంథాలయాలలో ఉన్న జ్ఞానసంపదను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని పిలిపునిచ్చారు. విద్యార్థులు చెడు మార్గాలకు దూరంగా ఉండి విజ్ఞాన సంపాదనలో నిమగ్నం కావాలన్నారు. గ్రంథాలయా లలోని జ్ఞానం దొంగలు కూడా దొంగిలించలేనిదని చెప్పారు. ఈ సందర్భంగా గ్రంథాలయ వారోత్సవాల్లో నిర్వహించిన పోటీల్లో విజేతలైన విద్యార్థులు, మహిళలు, పాఠకులకు బహుమతులు, ప్రశంసపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమం లో మేడ్చల్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ యాదగిరి, తెలుగు అధ్యాపకులు డాక్టర్ సుదర్శన రావు, జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి సురేష్ బాబు, నాగవేణి తదితరులు పాల్గొన్నారు.

# విద్యాసంస్థలలో ఉత్తీర్ణత శాతం పెంచడం కోసం కృషి చేయాలి

### విద్యార్థుల విద్య పై ప్రత్యేక శ్రద్ధ చూపాలి.

### జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి ఆకస్మిక పర్యటన..




**హుస్నాబాద్ అక్షిత ప్రతినిధి** పట్టణంలోని ప్రభుత్వ మరియు ప్రైవేట్ జూనియర్ కళాశాలలను జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి రవీందర్ రెడ్డి శుక్రవారం ఆకస్మికంగా సందర్శించారు సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ గర్ల్స్ మరియు అపోలో వొకేషనల్ జూనియర్ కాలేజ్ లను సందర్శించి విద్యార్థుల హాజరు మరియు కళాశాల అనుబంధ ధృవపత్రాలు ఉపాధ్యాయుల హాజరు నమోదు తనిఖీ చేసి తరగతుల నిర్వహణ మరియు ఆసుపత్రి మరియు విద్యుత్ సబ్‌స్టేషన్ మరియు వ్యవసాయ మరియు పశువైద్య శిక్షణపై సంబందించిన వివరాలను తెలుసుకొని విద్యార్థులను సిలబస్ గురించి మరియు అంధులోని కొన్ని ప్రశ్నలు అడిగి సమాధానాలు తెలుసుకోని డ్రగ్స్ మరియు చేడు అలవాట్లకు లోనుకాకుండా భవిష్యత్తు గురించి ఆలోచించి ఎలాంటి భయం లేకుండా పరీక్షలకు సిద్ధం కావాలని మంచి మార్కులు తెచ్చుకొని తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయులతో పాటు జిల్లాకి మంచి పేరు తీసుకు రావాలని భవిష్యత్తు లో ఉత్తమమైన స్థానం చేరుకోవాలనీ విద్యార్థులకు సూచనలు ఇచ్చారు.

## రెవెన్యూ సిబ్బందిచే ఎమ్మెల్యేకు సన్మానం



**ఆత్మకూర్(ఎం)/అక్షిత న్యూస్:** మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయ ఆవరణలో నిర్మించిన ఇందిరమ్మ మోడల్ హౌస్ ని ప్రభుత్వ విప్,బీర్ల ఐలయ్య ప్రారంభించారు, అనంతరం మండల రెవిన్యూ సిబ్బంది మర్యాద పూర్వకంగా కలిసి శాలువతో సత్కరించారు,ఈ సందర్భంగా బీర్ల ఐలయ్య మాట్లాడుతూ ప్రజా పాలన ప్రభుత్వంలో ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు చేరే విదంగా అధికారులు కృషి చేయాలని అన్నారు,ఈ కార్యక్రమంలో తహశీల్దార్ లావణ్య ,డిప్యూటీ తహశీల్దార్ సఫియోద్దీన్,ఆర్ ఐ మల్లిఖార్జున రావు,ఏఆర్ఐ వెంకటేశ్వర్లు,సర్వేయర్ స్వప్న, జూనియర్ అసిస్టెంట్లు రవీంద్ర, చారి,నవనీత,రవి,సంజీవ, రీకార్డ్ అసిస్టెంట్లు స్వప్న, అనిత,శైలు,చైన్ మెన్ బాబు, కంప్యూటర్ ఆపరేటర్ రమేష్, జిపిఓలు సత్యనారాయణ, వీరయ్య,శ్రీనివాస్ చారి, యాదయ్య, రాజయ్య, నర్సింహ,వీరాచారి,ఓఎస్లు బాలనర్సయ్య,సభ్యుద్దీన్, మధుసుధన్,మల్లయ్య తదితరులు పాల్గొన్నారు,

## వనజీవి కీర్తిని విశ్వావ్యాప్తం చేసేందుకే బయోపిక్

**సినీ నటుడు బ్రహ్మాజీ, దర్శకుడు వేముగంటి**

**ఖమ్మంలో వనజీవిరామయ్య సినిమా షూటింగ్ ప్రారంభం**





**ఖమ్మం/అక్షిత బ్యూరో :** చెట్లే సమస్త జీవకోటి మనుగుడకు ప్రాణాధారంగా తలచి తన తుది శ్వాస వరకు మొక్కలు నాటుతూ జీవితాన్ని గడిపిన పద్మ శ్రీ వనజీవి రామయ్య ఖ్యాతిని విశ్వవ్యాప్తం చేయాలనే ఉద్దేశంతో వనజీవిరామయ్య పేరుతో ఆయన జీవిత చరిత్రను చిత్రంగా రూపొందిస్తున్నట్లు సినీ ధర్శకుడు వేముగంటి నటుడు బ్రహ్మాజీ పేర్కొన్నారు. శుక్రవారం నగర శివారు ఇల్లెందురోడ్డులో గల నేచర్ వ్యాలీ వెంచర్లో వనజీవిరామయ్య చిత్ర షూటింగ్ ప్రారంభమైంది. దీనికి నగర మేయర్ పునుకొల్లు నీరజ ముఖ్య అతిధిగా పాల్గొని క్లాప్ కొట్టి షూటింగ్ ప్రారంభించారు. అనంతరం జరిగిన విలేకరుల సమావేశంలో డైరెక్టర్ వేముగంటి నటుడు బ్రహ్మజీలు మాట్లాడారు. కుటుంబాన్ని కంటే మొక్కలను పెంచడం కోసం తన జీవితాన్ని ధారపోసిన మహానుబావుడు వనజీవి రామయ్య అన్నారు. అటువంటి గొప్పవ్యక్తి ఆధర్మాలను భావితరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైనా ఉండన్నారు. ప్రకృత పరిరక్షణ ఫిల్మ్ ఈ బాధ్యతను తీసుకుందన్నారు. ఇన్నాళ్లూ చేసిన క్యారెక్టర్లు అన్నింటికీ చిన్నంగా ప్రస్తుతం వనజీవి రామయ్య పాత్ర ఉటుందని నటుడు బ్రహ్మజీ పేర్కొన్నారు. సొసైటీకి ఏమైనా చేయాలనే ఉద్దేశంతో ఏమీ ఆశించకుండా స్టోరీ వినగానే ఉచితంగా గొప్పవ్యక్తి జీవిత వ్యక్తి పాత్రను సినిమాగా చేసేందుకు ఒప్పుకున్నట్లు తెలిపారు. ఈ సినిమాను ఆస్కార్ స్థాయికి తీసుకెళ్లేలా తీస్తున్నట్లు డైరెక్టర్ వేముగంటి పేర్కొన్నారు. ఈ విలేకరుల సమావేశంలో వనజీవి రామయ్య సతీమణి పాత్రలో చేసే మహిళా నటి నాగరాణి వనజీవి రామయ్య సతీమణి జానకమ్మ నిర్మాతలు చంద్రశేఖర్ రమణ మ్యూజిక్ డైరెక్టర్ బల్లేపల్లి మోహన్ గేయ రచయిత గుణాయాది సరిపూడి సతీష్ మట్టా సతీశ్ తదితరులు పాల్గొన్నారు.

# పేదల జీవితాల్లో వెలుగులు

**స్వంతింటి కలకు సాకారం**

**ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి**





**మహబూబ్ నగర్,అక్షిత ప్రతినిధి:** మహబూబ్ నగర్ నియోజకవర్గ పరిధిలోని పోతన్ పల్లి, కోటకదిర లో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకం పేదల జీవితాల్లో వెలుగులు నింపుతోందని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శుక్రవారం పోతన్ పల్లి, కోటకదిర గ్రామాలలో నిర్వహించిన ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై, లబ్ధిదారులతో కలిసి ఇళ్లను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గత బిఆర్ఎస్ ప్రభుత్వం డబుల్ బెడ్రూం ఇండ్ల పేరుతో పేదలను మోసం చేసింది. కానీ ప్రజా ప్రభుత్వం పేదల కోసం నిజమైన సంక్షేమాన్ని అమలు చేస్తోందని. స్వంత ఇల్లు లేని ప్రతి పేద కుటుంబానికి పక్కా గూడు కల్పించడమే మా ప్రభుత్వ లక్ష్యం అని ఆయన చెప్పారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా నిరుపేదల ఎన్నో సంవత్సరాల కల నేడు నిజమవుతోందని, నేటికీ ఏ గ్రామాన్ని చూసినా నాడు ఇందిరా గాంధీ ఇచ్చిన లక్షలాది ఇందిరమ్మ ఇండ్లు ప్రజలకు ఆశ్రయంగా నిలిచాయి అని అన్నారు. పోతన్ పల్లిని పైలెట్ ప్రాజెక్టుగా చేపట్టి మొత్తం 118 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయగా, ఇప్పటికే 78 ఇండ్లు నిర్మాణం పూర్తికి కావస్తున్నాయని తెలిపారు. అర్హులైన లబ్ధిదారులను పూర్తిస్థాయి పారదర్శకతతో ఎంపిక చేసి, మధ్యవర్తిత్వం లేకుండా నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లో ఇందిరమ్మ ఇండ్లు డబ్బు జమ చేస్తున్నామని స్పష్టం చేశారు. గూడు లేని కుటుంబాలకు భద్రత, ఆత్మవిశ్వాసం, గౌరవాన్ని అందించడమే ఈ పథకం ప్రధాన ఉద్దేశమని, ప్రతి పేద కుటుంబానికి స్వంత ఇల్లు నిర్మించే వరకు తన కృషి ఆగదని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. అంతకుముందు పోతన్ పల్లిలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, హాస్పిటల్ డెవలప్మెంట్ కమిటీ సభ్యులు బెజ్జుగం రాఘవేంద్ర, డిసీసీ ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, నాయకులు మాధవ రెడ్డి, సుధాకర్ రెడ్డి, రామ చంద్రయ్య, శ్రీనివాస్ యాదవ్, ఖాజా , శేఖర్ రెడ్డి, మైబు, శ్రీనాథ్ రెడ్డి, కృష్ణారెడ్డి స్థానిక అధికారులు, లబ్ధిదారులు, పార్టీ నాయకులు మరియు గ్రామస్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## అలలకు ఎదురిదే మత్స్యకారుల జీవితమే ఒక సాహసం

**ముదిరాజ్ మహాసభ గ్రేటర్ వరంగల్ ప్రధాన కార్యదర్శి పులి రజినీకాంత్ ముదిరాజ్...**




**హనుమకొండ, అక్షిత ప్రతినిధి:** ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం, ముదిరాజ్ 12వ వసంతంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా శుక్రవారం రోజున మచిలీబజార్లోని కమ్యూనిటీ హాల్ వద్ద జెండాను ఎగరవేసి, మత్స్యకారులను సన్మానించారు. ఈ సందర్భంగా పులి రజినీకాంత్ ముదిరాజ్ మాట్లాడుతూ. యుగాలుగా చేపలు పడుతూ జీవనోపాధిని కొనసాగిస్తున్న మత్స్యకారుల వృత్తి ప్రాచీనమైనది అన్నారు. కాలక్రమేణా చేపలుపట్టే వారి జీవనోపాధి ఆపదలో పడుతోందని అన్నారు. ప్రభుత్వాలు, చెరువులను, సరస్సులను కాపాడి మత్స్యకారుల ఉపాధి రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. మత్స్యకారుల వృత్తిని ప్రోత్సహించిన ప్రభుత్వాల్లో తెలుగుదేశం పార్టీ ప్రథమ స్థానంలో ఉంటుందని, నాడు టీడీపీ ప్రభుత్వం మత్స్యకారులకు వలలు, బుట్టలు, సైకిల్స్ ఇచ్చారని గుర్తు చేశారు. 10 ఏండ్ల బీఆర్ఎస్ పాలనలో ముదిరాజ్‌లకు అనేక సంక్షేమ పథకాలు అమలు చేశారని, మరీ ముఖ్యంగా ఉచిత చేప పిల్లల పంపిణీ, టీవీఎస్ ఎక్స్ఎల్ ద్విచక్రవాహనాలు, ఆటో ట్రాలీలు, చేపల క్యాంటీన్లు, మత్స్యకార సొసైటీలకు నిధులు, మత్స్యకారులు ప్రమాదవ శాత్తు మరణిస్తే. రూ.6 లక్షల ప్రమాద బీమా సౌకర్యం కల్పించిన ఘనత బీఆర్ఎస్ పార్టీకి దక్కుతుందని అన్నారు. తెలంగాణలో ముదిరాజ్‌ల ఆర్థిక, సామాజిక అభివృద్ధికి శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాశ్, మాజీ మంత్రివర్యులు, ఎంపీ ఈటల రాజేందర్ కృషి చేసిన విషయాన్ని గుర్తు చేశారు. ప్రభుత్వాలు మత్స్యకారులకు అందిస్తున్న ప్రోత్సహకాలను మరింతగా పెంచాలని కోరారు. ఈ సందర్భంగా చేపలు పడుతూ. 40, 50 ఏండ్లుగా జీవనం కొనసాగిస్తున్న మత్స్యకారులను, మచిలీబజార్, గుడిబండల్ మత్స్యకారుల సొసైటీ సభ్యులను సన్మానించారు. కాగా రావుల వీరస్వామి, పంది సమ్మయ్య, విప్ప చుక్కయ్య, పులి వినోద్, రావుల సారంగపాణి, ఇప్ప ప్రభాకర్, చిల్ల రవీందర్ తదితర మత్స్యకారులను సన్మానించడం జరిగింది. కార్యక్రమంలో పుట్ట మహేందర్, పులి మధు, బయ్య శోభన్, సందీప్, రవీందర్, కొండ అశోక్, కుమారస్వామి, భరత్, బుచ్చి రాజు, అజయ్, శ్రీకాంత్, శ్రీనివాస్, కృష్ణ, లవన్, హరికృష్ణ, దింపు, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## అన్యాక్రాంతవుతున్న భూములపై సమగ్ర విచారణ జరిపించాలి

**ఆ భూములను ప్రభుత్వము స్వాధీనం చేసుకుని గ్రామస్తులకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలి**

**సిపిఎం పార్టీ పటాన్‌చెరు ఏరియా కమిటీ కార్యదర్శి బి.నాగేశ్వరరావు**




**పటాన్‌చెరు అక్షిత ప్రతినిధి.** పెద్ద కంజర్ల వార్డ్ కార్యాలయం పరిధిలో అన్యాక్రాంతవుతున్న భూములపై సమగ్ర విచారణ జరిపించడంతోపాటు ఆ భూములను ప్రభుత్వము స్వాధీనం చేసుకుని పట్టణ వాసులకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలని సిపిఎం పార్టీ పటాన్‌చెరు ఏరియా కమిటీ కార్యదర్శి బి.నాగేశ్వరరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇండ్ల స్థలాల సాధన కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం ఇంద్రేశం మున్సిపల్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి,కమిషనర్ కు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా నాగేశ్వరరావు మాట్లాడుతూ పెద్ద కంజర్ల గ్రామంలో 120,121,125 సర్వే నెంబర్లలో గత 2022లో రాష్ట్ర ప్రభుత్వం దాదాపు 240 ఎకరాల భూములను పరిశ్రమల ఏర్పాటు ట్రక్ టెర్మినల్స్ పేరుతో అప్పటి రాష్ట్ర ప్రభుత్వం భూములను సేకరించిందన్నారు.కానీ జిల్లా అధికార యంత్రాంగం ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టినప్పుడు గ్రామస్తులకు ఇండ్ల స్థలాలు ఇస్తామని హామీనిచ్చారని,ఆ హామీని ప్రస్తుతం జిల్లా అధికారులు తుంగలో తొక్కారని ఆరోపించారు పేదవాళ్లు ఇళ్ల స్థలాల కోసం ఒక గజం స్థలాన్ని ఆక్రమించుకుంటే ప్రభుత్వ యంత్రాంగం చర్యలు తీసుకుంటుందని ,20,30 ఎకరాలు అక్రమంగా ఆక్రమించుకొని రిజిస్ట్రేషన్ చేస్తున్న అధికారులపై ఏం చర్యలు తీసుకుంటున్నారని రెవెన్యూ అధికారులు రియల్ ఎస్టేట్ వ్యాపార స్తులతో చేతులు కలిపి పెద్దకంజర్ల గ్రామంలో అనేక అవినీతి అక్రమాలకు పాల్పడుతున్నారని విమర్శించారు.గ్రామంలో కుటుంబాలు పెరిగాయని,ఇళ్ల స్థలాల డిమాండు మరింత పెరిగిందని అన్నారు.అందుకోసం పెద్దకం జిల్లా గ్రామంలో అందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.పెద్ద కంజర్ల గ్రామ భూభాగోతం పై సమగ్రమైన విచారణ జరిపించి,భూములను కాపాడాలని డిమాండ్ చేశారు.లేనిపక్షంలో ఆందోళనను మరింత తీవ్రతరం చేస్తామని జిల్లా అధికార యంత్రంగాని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ జంగయ్య, ముత్యాలు,నాగభూషణం,గ్రామ మహిళలు ధర్నాలో పాల్గొన్నారు.

# ప్రభుత్వ సంక్షేమ పథకాలు
# పక్కాగా అమలు

**జిల్లాను ప్రగతి పథంలో నడపాలి మహబూబాబాద్ ఎంపీ పోరిక బలరాం నాయక్**







**వరంగల్, అక్షిత బ్యూరో** దిశా సమావేశానికి హాజరైన ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, ఎమ్మెల్యే కె ఆర్ నాగరాజు జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదదేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంక్షేమ పథకాలను క్షేత్రస్థాయిలో అమలు చేసి.. జిల్లాను ప్రగతి పథంలో నడపాలని మహబూబాద్ ఎంపీ పోరిక బలరాం నాయక్ అన్నారు.శుక్రవారం వరంగల్ జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఎంపీ బలరాం నాయక్ అధ్యక్షతన జిల్లా అభివృద్ధి సమన్వయ పర్యవేక్షణ కమిటీ (దిశ) సమావేశం జరిగింది. ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, ఎమ్మెల్యే కె ఆర్ నాగరాజు జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆదనపు కలెక్టర్ సంధ్యారాణి పాల్గొన్నారు. ముందుగా, ఇటీవల ఢిల్లీ లో దక్షిణ భారతదేశంలో జల సంరక్షణ కేటగిరి- 2 లో వరంగల్ జిల్లా కు మొదటి స్థానం దక్కిన నేపథ్యం లో ఢిల్లీ లో నిర్వహించిన కార్యక్రమం లో అవార్డు తో పాటు రూ. కోటి దక్కించుకొని అవార్డు కేంద్ర మంత్రి సి. ఆర్. పాటిల్ చేతుల మీదుగా అవార్డు స్వీకరించిన విషయమై దిశ వేదికగా జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదను మహబూబాద్ ఎంపీ పోరిక బలరాం నాయక్, ఎమ్మెల్సీ బసవరాజు సారయ్య వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు లు శాలువలు కప్పి అభినందించారు.

జిల్లాలో జల సంరక్షణ చర్యలను విజయవంతం గా చేపట్టి రాష్ట్రానికి ప్రతిష్ఠ తెచ్చారని ప్రశంసించారు.ఈ సందర్భంగా వివిధ శాఖల అధికారులు గత జూన్ మాసంలో జరిగిన జిల్లా అభివృద్ధి సమన్వయ పర్యవేక్షణ కమిటీ దిశా సమీక్ష సమావేశంలో ప్రజాప్రతినిధులు నియోజక వర్గాల వారీగా గ్రామాలలోని వివిధ సమస్యలను మహబూబాబాద్ ఎంపీ సమక్షంలో పరిష్కరించిన అంశాలను క్లుప్తంగా తెలియజేశారు.

ఈ సందర్భంగా ఎంపీ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ద్వారా వ్యవసాయ, విద్య, వైద్యం, ఆరోగ్యం, మహిళా శిశు సంక్షేమం నీటిపారుదల , జాతీయ రహదారుల విభాగం, గ్రామీణ అభివృద్ధి, మెప్మా, రోడ్ల భవనాలు, జిల్లా పరిషత్ , గ్రామీణ తాగునీటి సరఫరా, విద్యుత్, జిడబ్ల్యుఎంసి, మున్సిపల్ తదితర శాఖల ద్వారా జిల్లాలో అమలు చేస్తున్న మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకం (ఎంజిఎన్ఆర్జిఎస్), నేషనల్ ఫుడ్ సేఫ్టీ (ఎన్ ఎఫ్ ఎస్), నేషన్ సోషల్ అసిస్టెంట్ ప్రోగ్రాం (ఎన్ఎస్ఏపి), దీన్ దయాల్ ఉపాధ్యాయ అంత్యోదయ యోజన (డిడివై), దీన్ దయాల్ ఉపాధ్యాయ గ్రామీణ కౌశల్ యోజన ( డి డి యు జి కే వై), స్వచ్ఛ భారత్ మిషన్, గ్రామీణ్ (ఎస్ బి ఎం జీ), ప్రధానమంత్రి కృషి సించాయి యోజన, అమృత్ 2.0, 15వ ఆర్థిక సంఘం, ఎంపీ లాడ్స్, ఎలక్ట్రానిక్ నేషనల్ అగ్రికల్చర్ మార్కెట్ పోర్టల్ (%వ% - నామ్), ప్రైమ్ మినిస్టర్ ఎంప్లాయ్మెంట్ జనరేషన్ ప్రోగ్రామ్ (పి ఎం ఈ జీ పి), శ్యాంప్రసాద్ ముఖర్జీ జాతీయ రూర్బన్ మిషన్ తదితర సంక్షేమ, అభివృద్ధి పథకాలు, వాటికి కేటాయించే నిధులతో కొనసాగుతున్న పనులపై క్షుణ్ణంగా సమీక్షించారు. కేంద్రప్రభుత్వం పరిధిలోని పలు శాఖల పనితీరుపై చర్చించారు. ఇప్పటివరకు ఉన్న పురోగతి సమీక్షించి కొత్తగా చేపట్టాల్సిన పనులపై దిశా నిర్దేశం చేశారు.కేంద్ర ప్రభుత్వం నుంచి వస్తున్న నిధులు సంబంధిత శాఖలు ఎలా ఖర్చు చేస్తున్నాయి.. అవి ప్రజలకు గ్రౌండింగ్ అవుతున్నాయా అని అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎంపీ బలరాం నాయక్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కేటాయిస్తున్న నిధులను సక్రమంగా వినియోగించు కునే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. .

కేంద్ర ప్రభుత్వం ద్వారా రావాల్సిన నిధులను రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో రాబట్టుకొని ప్రజా ప్రతినిధులు అధికారుల సహకారంతో జిల్లాను ప్రగతి పథంలో తీసుకెళ్ళామని అన్నారు.దారిద్ర రేఖకు దిగువన ఉన్న ప్రతి పేద కుటుంబాలకు, గిరిజన కుటుంబాలకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందజేస్తున్న సంక్షేమ పథకాలు చేరే విధంగా సంబంధిత శాఖల అధికారులు చిత్తశుద్ధితో పనిచేసి అమలయ్యే విధంగా చూడాలని అన్నారు.

పాఠశాలలో విద్యార్థుల సౌకర్యాల లోపం లేకుండా చూడాలని, ప్రభుత్వ హాస్టళ్లలో వేడి నీటి కోసం గీజర్లు లేని హాస్టల్స్ జాబితాను పంపితే, త్వరితగతిన వాటిని ఏర్పాటు చేయిస్తానని హామీ ఇచ్చారు. ఎస్సీ ఎస్టీ బీసీ, నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించేందుకు ప్రభుత్వం వద్ద ఖాళీగా ఉన్న భూములను కూరగాయల సాగుకు లీజు మీద ఇవ్వాలని సూచించారు. ఈ విధంగా పండించిన కూరగాయలను ప్రభుత్వ హాస్టల్స్, ప్రభుత్వ పాఠశాలల మధ్యాహ్న భోజన కార్యక్రమాలకు సరఫరా చేస్తే గ్రామీణ ప్రాంతాల్లో మరింతమంది యువతకు ఉపాధి లభిస్తుందన్నారు. అలాగే కేంద్ర ప్రభుత్వ 275వ ఆర్టికల్ కింద గిరిజన అభివృద్ధికి మరిన్ని నిధులు అందుబాటులో ఉన్నాయని, వరంగల్ జిల్లా పరిపాలన షెడ్యూల్డ్ ట్రైబ్ సంక్షేమానికి మంచి ప్రణాళికలు రూపొందించిన ఒదున, వాటిని కేంద్రానికి పంపించి ప్రత్యేక బడ్జెట్ మంజూరుకు కృషి చేస్తానని అన్నారు. అంగన్వాడీ కేంద్రాల అభివృద్ధికి మహిళా శిశు సంక్షేమశాఖకు కూడా ప్రతిపాదనలు పంపనున్నట్లు తెలిపారు. ఎంజిఎం ఆసుపత్రి అభివృద్ధి కమిటీని ఏర్పరిచి, సామాజిక సేవ దృక్పథం ఉన్న వ్యక్తులను కమిటీ మెంబర్లుగా ఎంపిక చేసి అందరికీ అందుబాటులోకి వైద్య సేవలు ఉండేలా షిఫ్ట్ ల వారీగా విధులు కేటాయించి క్షతగాత్రులకు తక్షణమే వైద్యం అందించాలని ఎంజిఎం సూపరింటెం ను ఆదేశించారు. తెలంగాణలోనే కాదు, పొరుగు రాష్ట్రం ఛత్తీస్గఢ్ నుండి కూడా పేద, బడుగు బలహీనవర్గాల ప్రజలు పెద్ద సంఖ్యలో వచ్చి చికిత్స పొందుతున్నందున వైద్యసేవలు మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు.ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య మాట్లాడుతూ ౦ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను చర్చించే దిశగా కృషి చేయాలని అన్నారు. ప్రభుత్వ పథకాలను విద్యాశాఖ పై ముఖ్యమంత్రి రేవంత్ రేవంత్ రెడ్డి కృషిని కొనియాడారు. నరేంద్ర నగర్ స్కూల్లోని రూఫ్ గార్డెన్ ని ప్రశంసించారు. తెలంగాణ ప్రభుత్వం ముఖ్యంగా మహిళలు, రైతులు, ఆరోగ్యం, విద్య రంగాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టిందని పేర్కొన్నారు.

వర్ధన్నపేట ఎమ్మెల్యే కె.ఆర్. నాగరాజు మాట్లాడుతూ జిల్లాలో అక్షయ పాత్ర సేవలు విద్యార్థులకు ఆరోగ్యవతమైన భోజనాన్ని అందిస్తున్నదని, ఆ సేవలు వరంగల్ అర్బన్ మునిసిపాయిటీ లోనే కాకుండా గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 14, 43 డివిజన్లలో అక్షయపాత్ర సేవలను విస్తరించాలని కోరారు.

పిల్లలు చదువుతో పాటు స్పోర్ట్ లో పట్టు ఉండాలని , అందుకు గాను జిల్లాలో స్పోర్ట్ స్పెషల్ అధికారిని నియమించి మండలాల వారీగా మోనిటరింగ్ ఉండేలా చూడాలని వారు పేర్కొన్నారు ప్రతి మండలంలో క్రీడా సామగ్రి పంపిణీ పర్యవేక్షణ కోసం స్పోర్ట్స్ ఆఫీసర్లను నియమించడం తప్పనిసరి అని వారు పేర్కొన్నారు. పాఠశాల లో మౌలిక సదుపాయాల సమస్యలను కూడా తమ దృష్టికి తీసుకురావాలని, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యా రంగానికి అత్యంత ప్రాధాన్యతనిస్తున్నారని,దానికి తగినట్లు గా ప్రభుత్వ పాఠశాలలో పిల్లల హాజరు శాతాన్ని పెంచేలా చర్యలు తీసుకోవాలని వారు అన్నారు. హాస్టల్ విద్యార్థులకు కిశోర రక్ష హెల్త్ కార్డు జారీలో మంచి ప్రయోజనాలు చేకూరుస్తుందని జిల్లా కలెక్టర్ ని అభినందించారు. ఈ కిశోర రక్షా హెల్త్ కార్డులు మిగతా స్కూల్స్ కి జారీ చేయాలని వారు పేర్కొన్నారు. కంప్యూటర్ ల్యాబ్స్ తో పాటు సిఎస్ఆర్ నిధులను కూడా సరిగా ఉపయోగించుకోవాలని సూచించారు రాష్ట్ర ముఖ్యమంత్రి విద్యపై ప్రత్యేక దృష్టి పెట్టారన్నారు. బస్తి దవాఖాన ఏర్పాటుకు చర్యలు చేపట్టాలన్నారు.జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలుకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. సమావేశంలో చర్చించిన అంశాలపై సమగ్ర నివేదికలు తయారు చేయాలని అధికారులను ఆదేశించారు.సమస్యలపై నిరంతర పర్యవేక్షణ కొనసాగాలని అధికారులను సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో వివిధ శాఖల ద్వారా అమలవుతున్న పనుల పురోగతిలో అధికారులంతా సమన్వయంతో పని చేస్తూ ప్రగతి పనులు వేగవంతం పూర్తి చేస్తామని అన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, డి ఆర్ ఓ విజయలక్ష్మి, సంబంధిత శాఖల జిల్లా అధికారులు, మున్సిపల్ కమిషనర్లు తదితరులు పాల్గొన్నారు.

## నేడు జాబ్ మేళా నిర్వహణ

**జిల్లా ఉపాధి అధికారి కొండపల్లి శ్రీరామ్**

**మారుతి ఆగ్రోటెక్ అండ్ ఫర్టిలైజర్స్ హైదరాబాద్ కంపెనీలో 100 ఉద్యోగాలకు జాబ్ మేళా నిర్వహణ**



**ఖమ్మం/అక్షిత బ్యూరో :** జిల్లాలోని నిరుద్యోగ యువతీ యువకులకు ప్రైవేట్ రంగం మారుతి ఆగ్రోటెక్ అండ్ ఫర్టిలైజర్స్ హైదరాబాద్ కంపెనీలో ఉద్యోగాలు కల్పించుటకు నేడు (నవంబర్, 22న) శనివారం ఉదయం 10.00 గంటలకు మోడల్ కెరీర్ సెంటర్ (ప్రభుత్వ ఐటిఐ. టేకులపల్లి) ఖమ్మం నందు జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి అధికారి కొండపల్లి శ్రీరామ్ ఒక ప్రకటనలో తెలిపారు.ఖమ్మం జిల్లాలో పని చేసే విధంగా మార్కెటింగ్ సేల్స్ అండ్ ఎగ్జిక్యూటివ్స్ పోస్టుకు ఎస్సెసి ఏదైనా డిగ్రీ అర్హత గల 20 నుండి 40 వయస్సు గల యువతీ యువకులు అర్హులని ఎంపికైన వారికి వేతనం 20 వేల నుండి 30 వేల వరకు ఉంటుందని అన్నారు.మొత్తం 100 ఉద్యోగాల భర్తీకి గాను జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు తమ విద్యార్హతల సర్టిఫికెట్ జిరాక్స్ కాపీలతో జాబ్ మేళాకు అర్హత గల యువతీ యువకులు హాజరు కావాలని ఇతర వివరాలకు 9666710273 నందు సంప్రదించాలని జిల్లా ఉపాధి అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## గ్రామాలలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలి



**గుడిపల్లి /పెద్ద అడిశర్లపల్లి, అక్షిత ప్రతినిధి:** గ్రామాలలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని డిప్యూటీ జిల్లా వైద్యాధికారి శ్రీనివాసు సూచించారు. శుక్రవారం గుడిపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించారు. ఆరోగ్య కేంద్రంలో పలు రికార్డులను పరిశీలించారు వైద్య సిబ్బంది పనితీరును అడిగి తెలుసుకున్నారు రోగులకు అందుతున్న సేవలు అత్యవసర చికిత్స మందుల లభ్యత అంశాలపై పరిశీలించారు. రక్త నమూనాలో ఆటో ఎనలైజర్ మిషన్ పరీక్షల గురించి తెలుసుకొని సంతృప్తి వ్యక్తం చేశారు. గ్రామాలలో ప్రత్యేక వైద్య శిబిరాలను ఏర్పాటు చేసి ప్రజలకు వైద్య సేవలు అందించాలన్నారు. గ్రామాలలో సీజనల్ వ్యాధులు ప్రబల కుండ నివారణ చర్యలు చేపట్టి అవగాహన కల్పించాలని సూచించారు. ప్రజల ఆరోగ్యం కాపాడాల్సిన బాధ్యత వైద్య సిబ్బందిపై ఉందన్నారు. పలు జాగ్రత్తలు పాటించడం ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు జలుబు, వైరల్ జ్వరం, డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ లాంటి సీజనల్ వ్యాధుల ప్రభావాన్ని తగ్గించవచ్చని. ప్రత్యేక జాగ్రత్తలు పిల్లలకు రోగనిరోధక శక్తిని పెంచే పోషకాహారం ఇవ్వాలని. సీజనల్ వ్యాధుల టీకాలు సమయానికి వేయించాలన్నారు. ఈ సూచనలు పాటిస్తే సీజనల్ వ్యాధులు నివారణకు చర్యలు చేపట్టాలని సూచించారు. ఈయన వెంట గుడిపల్లి వైద్య అధికారి ప్రియాంక వైద్య సిబ్బంది ఉన్నారు

## కేఎస్ రవికుమార్ ను సత్కరించిన బీసీ సమాజ్ నాయకులు



**మహబూబ్ నగర్,అక్షిత ప్రతినిధి :** జయప్రకాష్ నారాయణ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ ప్రతిష్టాత్మకమైన టీసీఎస్ ఐయాన్ కంపెనీతో ఉద్యోగాల కల్పన కోసం అవగాహన ఒప్పందం కుదుర్చుకున్న సందర్భంగా కళాశాల చైర్మన్ కేఎస్ రవికుమార్ ని ధర్మాపూర్ లోని కళాశాలలో సన్మానించిన బీసీ సమాజ్ రాష్ట్ర కార్యదర్శి మరియు ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షుడు మోడల శ్రీనివాస్ సాగర్, ఉద్యోగాల కల్ప న కోసం రాష్ట్రంలోనే మొదటి ప్రైవేట్ ఇంజనీరింగ్ కళాశాల, యుజిసి అటానమస్ సంస్థ అయిన జయప్రకాష్ నారాయణ ఇంజనీరింగ్ కళాశాల టీసీఎస్ ఐయాన్ తో రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు సమక్షంలో అవగాహన ఒప్పందం కుదుర్చుకోవడం మహబూబ్ నగర్ జిల్లాకే గర్వకారణమని శ్రీనివాస్ సాగర్ అన్నారు. ప్రతి సంవత్సరం దాదాపు 100 మంది విద్యార్థులు ఒక్క ఈ కంపెనీలోనే ఉద్యోగాలు పొందె ందుకు అవకాశాలు ఉండడం నిజంగా విద్యార్థుల భవిష్యత్తుకు ఇదొక మంచి శుభ పరిణామన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సమాజ్ నియోజకవర్గ కన్వీనర్ దుర్గేష్, బీసీ సమాజ్ ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా యువజన అధ్యక్షుడు పాలమూర్ వెంకటేష్ గౌడ్, దేవరకద్ర నియోజకవర్గ బీసీ సమాజ్ కన్వీనర్ శేఖర్, బీసీ సమాజ్ భూత్పూర్ మండల కన్వీనర్ డి.ఆంజనేయులు సాగర్, పద్మశాలి సంఘం జిల్లా ప్రచార కార్యదర్శి కోడి సుకుమార్, బీసీ సమాజ్ నాయకులు వేణుగోపాల్ గౌడ్, అనిల్ గౌడ్, ఎం.చక్రి తదితరులు పాల్గొన్నారు.

## రామన్నపేట గురుకుల హాస్టల్ లీగల్ ఎయిడ్ క్లినిక్

### నిర్వహించిన లీగల్ సర్వీసెస్ టీమ్






**రామన్నపేట అక్షిత ప్రతినిధి** మండల పరిధిలోని జనంపల్లి తెలంగాణ గురుకుల పాఠశాల నందు శుక్రవారం మండల న్యాయ సేవా అధికార సంస్థ అధ్వర్యంలో పాఠశాల ఇంఛార్జి ప్రిన్సిపల్ నాగమణి సమక్షంలో లీగల్ సర్వీసెస్ టీమ్ సభ్యులు బత్తుల గణేష్ లీగల్ ఎయిడ్ క్లినిక్ ఏర్పాటు చేశారు. అక్కడ విద్యార్థులకి, కల్పిస్తున్న వసతులు, సౌకర్యాలు, మౌలిక సదుపాయాల పరిశీలించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. వారికి మధ్యాహ్న భోజన సదుపాయం ను వంటలను పరిశీలించారు. వసతి గృహం నందు విద్యార్దులు ఉపయోగించే వాష్ రూమ్, టాయిలెట్స్, క్లీనింగ్, వంట గదులు, అన్ని పరిశీలించి, విద్యార్థులతో ముఖాముఖి మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు ఎలాంటి సమస్యలు ఉన్న లీగల్ సర్వీసెస్ టీమ్ దృష్టికి తీసుకురావాలి సూచించారు. విద్యార్థులకి ఏర్ బి ఎస్ కే ద్వారా నిర్వహిస్తున్న వైద్య పరీక్షలను, విధానం పరిశీలించారు. ఈ కార్యక్రమంలో లీగల్ సెల్ సభ్యులు కానుగంటి శ్రీశైలం, వైద్య సిబ్బంది, ఉపాధ్యాయ బృందం, తదితరులు పాల్గొన్నారు.

# దేశంలో పెరుగుతున్న పేదరికం నిరుద్యోగం

### రాజ్యాంగ వ్యవస్థను నాశనం చేస్తున్న బిజెపి

### ప్రచార జాతాలో ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం

### ప్రచార జాతకు ఘన స్వాగతం పలికిన భాగం దండి కర్నాటి



**ఖమ్మం/అక్షిత బ్యూరో :** దేశంలో పేదరికం నిరుద్యోగం పెరుగుతుందని రాజ్యాంగ వ్యవస్థను బిజేపి నాశనం చేస్తుంది అని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం పేర్కొన్నారు. సిపిఐ వందేళ్ళ చరిత్రను ప్రజానీకానికి చాటేందుకు వందేళ్ళ ముగింపు సభ విజయవంతానికి ఈనెల 15న గద్వాల ప్రారంభమైన బస్సు జాత శుక్రవా రం సూర్యాపేట జిల్లా నుంచి ఖమ్మం జిల్లాలోని పైనంపల్లి వద్ద జాతీయ సమితి సభ్యులు బాగం హేమంత రావు జిల్లా కార్యదర్శి దండి సురేష్ కార్యవర్గ సభ్యులు కర్నాటి భాను ప్రసాద్ ఆధ్వర్య ంలో పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున వారికి స్వాగతం పలికారు. పైనంపల్లి నుండి నేలకొండపల్లి మండలం కేంద్రంకు బైక్ ర్యాలీని నిర్వహించారు జాతా కు నాయకత్వం వహిస్తున్న ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బాల నరసింహ ప్రజానాట్యమండలి రాష్ట్ర అధ్యక్షులు కుర్రమిద్దె శ్రీనివాస్ లను పూలమాలతో సన్మానించారు.తొలుత మండల కేంద్రంలోని ఖమ్మం తొలి శాసన సభ్యులు కర్నాటి కృష్ణయ్య స్థూపం వద్ద సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎన్ బాల నరసింహ అరుణ పతాకాన్ని ఆవిష్కరించి కృష్ణయ్య స్థూపం వద్ద నివాళులు అర్పించారు. అనంతరం మండల కేంద్రము లో సభను నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.బ్రిటిష్ వాళ్లకి ఎదురొడ్డి పోరాడి దేశానికి సంపూర్ణ స్వతంత్రం కావాలని మొట్ట మొదటి సారిగా గర్జించిన పార్టీ సిపిఐ అన్నారు. దేశంలో రజాకారులకు భూస్వామ్యవస్థకు వ్యతిరే కంగా పోరాటం చేసిన పార్టీ సిపిఐ అని తెలిపారు. భారతదేశంలో అనేక ఉద్యమాలను కమ్యూనిస్టు పార్టీ ముందుండి నడిపించిందని తెలిపారు. బిజెపి దేశం కోసం పోరాడలేదని ఏ ఒక్క నాయకుడు కూడా ఒక్కరోజు జైలుకు వెళ్లలేదని తెలిపారు. దేశభక్తి పేరుతో ఓట్లు అడుగుతారని విమర్శిం చారు.మతోన్మాదంతో బిజెపి అధికారంలోకి వచ్చిందని 10 సంవత్సరాల పాలనలో ఒక్క సమస్య పరిష్కారం చేయలేదని అన్నారు. దేశంలో ప్రజల మధ్య మత విద్వేషాలు భావోద్వేగాలు రెచ్చగొడుతూ వరుసగా అధికారం నిలబెట్టుకుం టున్నారని అన్నారు.దేశ సంపదను కార్పొరేట్ శక్తులకు ఒప్ప చెప్పిందని అన్నారు. సంపన్నులు మరింత సంపన్నులుగా పేదలు మరింత పేదలుగా అవుతున్నారని తెలిపారు.

రాజ్యాంగాన్ని ఉల్లంఘించి ఆదివాసులను మావోయిస్టులను జైల్లో పెడుతున్నారని అన్నారు.

పేదల సమస్యల పరిష్కారం కోసం పెద్ద ఎత్తున ఉద్యమించాలని పిలుపునిచ్చారు. దేశంలో జరిగే ఉద్యమానికి ఖమ్మం జిల్లాలో డిసెంబర్ 26న జరిగే జరిగే బహిరంగ సభ ప్రేరణ కావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంత రావు సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్ జిల్లా కార్యవర్గ సభ్యులు కర్నాటి భాను ప్రసాద్ ఏఐవైఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి నాన్న బాల రామకృష్ణ ఏఐటిసి జిల్లా కార్యదర్శి తోట రామాంజనేయులు రైతు సంఘం రాష్ట్ర నాయకులు మెడికంటి వెంకటరెడ్డి మండల కార్యదర్శి మారిశెట్టి వేంకటేశ్వరరావు సహాయ కార్యదర్శి మల్లెబోయిన ఉపేందర్ జిల్లా కౌన్సిల్ సభ్యులు కనకబండి సీతారాములు మద్దోజు శ్రావణ్ అబ్బూరి మహేష్ ఇటికల రామకృష్ణ మండల కౌన్సిల్ సభ్యులు కర్నాటి నళిని రాణి తమ్మిశెట్టి మమత అనంత పుల్లయ్య బాలన కృష్ణంరాజు పోలంపల్లి నారాయణ కుంచెం బిక్షం వల్లల కృష్ణ కామ్రేడ్ కృష్ణ ముత్యాల వెంకటేశ్వరరావు పాలపాటి అశోక్ చిర్ర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర బీసీ కులాల బీసీ సంఘాల ఐక్యవేదిక సంయుక్త ఆర్గనైజింగ్ సెక్రటరీగా బట్టురాజు కే.బి.రాజు..

### నియమాక పత్రం అందజేసిన బేరి రామచందర్ యాదవ్.



**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..** తెలంగాణ రాష్ట్ర బీసీ కులాల బీసీ సంఘాల ఐక్యవేదిక నూతన కమిటీ నిర్మాణంలో భాగంగా శుక్రవారం భట్టు రాజు కే.బి. శు క్రవారం రాజుని ఆర్గనైజింగ్ సెక్రటరీగా అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ నియమించి నియమాక పత్రాన్ని అందజేయడం జరిగింది. బీసీ సంఘాలకు బీసీ మహిళ, యూత్ ప్రజలందరికీ సేవ చేసే భాగ్యం కలిగినందుకు రాజు కార్యవర్గానికి ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది .ముఖ్యంగా రాజ్యాధికార దిశగా పయనిస్తున్న బీసీ ఐక్యవేదిక ప్రతి అంశంలోనూ ముందుండి పని చేస్తానని కార్యవర్గానికి హామీ ఇవ్వడం జరిగింది. ఈ సంద ర్భాన్ని పురస్కరించుకొని బీసీ ఐక్యవేదిక అధ్యక్షులు బేరి రామచందర్ యాదవ్ తన సందేశ ంలో కే. బి. రాజు కి శుభాకాంక్షలు తెలియజేస్తూ కార్యవర్గంలో అందరితో పాటు మీరు కూడా బాధ్యతగా పనిచే యాలని సూచించడం జరిగింది. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మీడియాను దృష్టిలో పెట్టుకొని వారికీ అక్రిడేషన్ సౌకర్యం కల్పించాలని. అర్హులైన బీసీ మహిళలకు జిల్లా పరిశ్రమల కేంద్రంలో నుండి ఉపాధి అవకాశాలు కల్పించాలని ఆయన కోరారు. నిరుద్యోగులైన బీసీలకు ఆటో రిక్షాలు మంజూరు చేసి ప్రభుత్వం మాదుకోవాలన్నారు. స్థానిక ఎన్నికల్లో 42% కాంగ్రెస్ పార్టీ కాంగ్రెస్ కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం బీసీలకు రిజర్వేషన్ ఇవ్వడం పార్టీ పరంగా ఇస్తే ఎట్టి పరిస్థితుల్లో ఒప్పుకునేది లేదని చెప్పడం జరిగింది. ఈనెల 24వ తారీఖున గాంధీ భవన్ ముందు బిజెపి రాష్ట్ర పార్టీ కార్యాలయం ముందు శాంతియుతంగా గాంధీగిరి గాంధీ అహింసాయి తంగా చేసిన నిరసన ధర్నా కార్యక్రమం రాజారామ్ యాదవ్ ఆధ్వర్యంలో జరుగుచున్న ధర్నా కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్రం నలుమూలల నుండి 33 జిల్లాల్లో బీసీలు ఎస్సీ ఎస్టీ మహిళలు యువత ప్రతి ఒక్కరు పాల్గొని ధర్నా కార్యక్రమం విజయవంతం చేయాలని పిలుపుని వ్వడం జరిగింది. వార్డ్ మెంబర్ నుండి పార్లమెంటు మెంబర్ వరకు మన ఓట్లు మన చేసుకుంటే రాజ్యాధికారం వస్తుందని ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలను కలుపుకొని 85 శాతం ఉన్న మనం అగ్రవర్ణాల మోచేతి నీళ్లు తాగటానికి ఆశించడం తగదు అడుక్కుంటే అధికారం రాదు. గెలుద్దాం, నిలుద్దాం మన ఓట్లు మనం వేసుకుందాం మనదే రాజ్యాధికారం రాజ్యాధికారం వచ్చేవరకు పోరాటమే ఏకైక లక్ష్యంగా ఉద్యమమే ఊపిరిగా ముందుకు వెళ్దామని ఘంటా పదంగా తెలియజేసుకుంటూ కాంగ్రెస్ పార్టీ, ముఖ్యంగా భారతీయ జనతా పార్టీకి సవాల్ విసురుతూ మేమె ంతో మాకు అంత దమ్ముంటే 50% రిజర్వేషన్లు అమలు చేయాలని పార్లమెంట్ చట్టం ద్వారా 9 షెడ్యూల్లో చేర్చి రిజర్వేషన్ ఖాయం చేయాలని కోరడం జరిగింది. నూతన కమిటీ నిర్మాణంలో భాగంగా బట్టు రాజుకు ఆర్గనైజ్ సెక్రెటరీగా నియ మిస్తూ పూర్తిస్థాయి కమిటీని ఏర్పాటు చేస్తామని పేర్కొనడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ ఫెడరేషన్ అధ్యక్షులు ఆర్కే సాయన్న ముదిరాజ్ అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ తో పాటు కేంద్రీయ విశ్వవిద్యాలయం సీనియర్ బీసీ నాయ కులు జి రామచంద్రయ్య కే. బి. రాజు సంయుక్తంగా పాల్గొన్నారు.

# మాట ఇచ్చాం..
# అభివృద్ధి చేస్తున్నాం..

**ఇందిరమ్మ మోడల్ హౌస్ ప్రారంభించిన బీర్ల ఐలయ్య**

**ఆత్మకూర్(ఎం)/అక్షిత న్యూస్:** మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో నమూనా ఇందిరమ్మ ఇల్లు ప్రారంభించిన ప్రభుత్వ విప్,ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య,ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇచ్చిన మాట ప్రకారం పేదవారికి సొంతింటి కల నెరవేరుస్తున్నాం,నూతన గృహప్రవేశానికి లబ్ధిదారులకు కొత్త బట్టలు యాట పోతును అందజేశారు,మీది మాటల ప్రభుత్వం మాది చేతల ప్రభుత్వం అని నిరూపించుకున్నాం, అలాగే మండలకేంద్రంలోని కందాడి ఇందిరమ్మ లక్ష్మారెడ్డి యొక్క ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశంలో పాల్గొని ప్రారంభించారు,గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో డబుల్ బెడ్రమ్ ఇస్తామని మోసపు మాటలు చెప్పి ఇవ్వలేదన్నారు,సిద్దాపురం గ్రామంలో నూతన వాటర్ ప్లాంట్ ప్రారంభిం





చారు,అలాగే రాఘవాపురం,కూరెళ్ళ, రహీంఖాన్ పేట,టీ రేపాక, పోతిరెడ్డిపల్లి,కొరటికల్ గ్రామాలలో నూతన ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశాలలో పాల్గొన్నారు,అనంతరం పల్లెపాడు గ్రామంలో ఎస్సీ కమిటీ హాల్,జడ్పిహెచ్ఎస్ పాఠశాల ప్రహరి గోడలకు శంకుస్థాపన చేశారు,ఈ ప్రజాపాలన ప్రభుత్వం లో రేవంత్ రెడ్డి,బీర్ల అయిలయ్య సహకారం తో ఇందిరమ్మ ఇల్లు రావటం చాలా సంతోషంగా ఉందని లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేశారు,ఈ కార్యక్రమంలో ,తాసిల్దార్ లావణ్య, సీఐ హనుమంతు,మాజీ ఎంపీపీ మంగమ్మ,మాజీ జెడ్పిటిసి నరేందర్ గుప్తా,మండల పార్టీ అధ్యక్షుడు యాస లక్ష్మారెడ్డి,మాజీ సర్పంచ్ జన్నాయి కోడె నగేష్,మండల రెవెన్యూ సిబ్బంది,కాంగ్రెస్ మండల నాయకులు,యూత్ కాంగ్రెస్ నాయకులు,మహిళా కాంగ్రెస్, ఎన్ ఎస్ యు ఐ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు,

## విద్యార్థుల్లో కొత్త ఆలోచనలు సృజనాత్మకతను వెలికితీయాలి

**ఎమ్మెల్సీ చిన్నమైల్ అంజిరెడ్డి**

**పటాన్‌చెరు అక్షిత ప్రతినిధి.** విద్యార్థుల్లో దాగి వున్న కొత్త ఆలోచనలు,సృజనాత్మకతను వెలికితీయాలని ఎమ్మెల్సీ చిన్నమైల్ అంజిరెడ్డి అన్నారు. శుక్రవారం సంగారెడ్డి జిల్లా బాలల వైజ్ఞానిక ప్రదర్శనలో రామచంద్రాపురంలోని ఠాగూరు కాన్వెంట్ హై స్కూల్ కు చెందిన 6వ తరగతి చదువుతున్న గణేష్ చేసిన ఎమర్జింగ్ టెక్నాలజీ ప్రదర్శన రాష్ట్ర స్థాయికి ఎంపిక కావడం పట్ల విద్యార్థులను, ఉపాధ్యాయులను శాలువాతో సత్కరించి అభినందించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ..విద్యార్థులు బట్టి చదువు పక్కన పెట్టి ఇన్నోవేషన్స్ తో విషయాలను తెలుసుకోవాలని,ఇలా అయితే ఆ సబ్జెక్టుతో పూర్తి పట్టు సాధించవచ్చని



తెలిపారు.దీంతో కొత్త విషయాలు కూడా తెలుస్తాయన్నారు.ఇదే స్ఫూర్తితో రాష్ట్రస్థాయిలో ఎంపికై మంచి పేరును తీసుకురావాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సంగారెడ్డి బీజేపీ జిల్లా అధ్యక్షురాలు గోదావరి,ప్రిన్సిపాల్ నాగ రమేష్,ఉపాధ్యాయులు శ్రవణ్,స్రవంతి,తదితరులు పాల్గొన్నారు.

## విధి నిర్వహణతో పాటు వ్యక్తిగత ఆరోగ్యం పట్ల శ్రద్ధ కనబరచాలి

**వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్**

**వరంగల్, అక్షిత బ్యూరో:** శాంతి భద్రతల పరిరక్షణకై నిరంతరం శ్రమించే పోలీసులు తమ వ్యక్తిగత ఆరోగ్యంతో పాటు తమ కుటుంబ సభ్యుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపాలని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలిపారు.వరంగల్ మెడికవర్ హాస్పటల్ సహకారంతో వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని వరంగల్ పోలీస్ కమిషనర్ శుక్రవారం ప్రారంభించారు. నిరంతరం విధి నిర్వహణకై అంకితమైన పోలీసులతో పాటు వారి కుటుంబ సభ్యుల ఆరోగ్య పరిరక్షణలో భాగంగా ఏర్పాటు చేసిన ఈ ఉచిత వైద్య శిబిరంలో కార్డియాలజిస్ట్ ఆర్థోపెడిక్,గైనకాలజిస్ట్,నెఫ్రాలజిస్ట్,ఫిజిషియన్,న్యూరాలజిస్ట్ గాస్ట్రోఎంటరాలజిస్ట్ విభాగాలకు చెందిన వైద్య నిపుణులచే ఈ శిబిరానికి తరలి వచ్చిన పోలీసులు వారి కుటుంబ సభ్యులకు వైద్య పరీక్షలు చేపట్టడంతో పాటు వైద్యుల సూచనల మేరకు అవసరమైన వారికి టెస్ట్ (బోన్ మినరల్ డెన్సిటీ),లిపిడ్ (ప్రొఫైల్), (ఎలక్ట్రోకార్డియోగ్రామ్),2 ఈకో, టెస్ట్ (లివర్



ఫంక్షన్ టెస్ట్), (రాండమ్ బ్లడ్ షుగర్) (కంప్లీట్ బ్లడ్ పిక్చర్)లాంటి వైద్య నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ పోలీసులు ఆరోగ్యంగా వున్నప్పుడే సమాజానికి మెరుగైన సేవలు అందించగలరని, ఆరోగ్య పరిరక్షణ కోసం పోలీసులు ఆరోగ్య పరీక్షలకై సమయాన్ని కేటాయించాలని. రెండు రోజుల పాటు నిర్వహించబడే ఈ శిబిరాన్ని పోలీసులు, వారి కుటుంబ సభ్యులు సద్వినియోగం చేసుకోవాలని.ఉచిత మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేసిన మెడికవర్ యాజమాన్యం తో పాటు ఇందులో పాల్గొన్న వైద్య నిపుణులు, సిబ్బంది కి పోలీస్




కమిషనర్ కృతజ్ఞతలు తెలియజేసారు. ఈ సందర్భంగా హన్మకొండ సెంట్రల్ మెడిసిన్ స్టోర్స్ నుండి సుమారు 5 లక్షల విలువైన మందులను అందచేశారు...ఈ కార్యక్రమంలో ఈస్ట్ జోన్ డిసిపి అంకిత్ కుమార్, అదనపు డిసిపిలు రవి, సురేష్ కుమార్, శ్రీనివాస్, ప్రభాకర్ రావు, బాల స్వామితో పాటు వైద్య ఆరోగ్య అధికారి అప్పయ్య,ఆర్. ఐ లు, ,మెడికవర్ వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

## కార్తీకమాసం చివరిరోజు పోలి పాడ్యమి దీపం శ్రేష్టం

**రామకోటి సంస్థ ఆధ్వర్యంలో పోలి పాడ్యమి దీపారాధన**

**భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత రామకోటి రామరాజు**



**గజ్వేల్, అక్షిత ప్రతినిధి :** కార్తీకమాసం నెలరోజుల పాటు ఉదయం సాయంత్రం మహాశివునికి పంచామృత అభిషేకాలు నిర్వాంచడం జరిగిందని కార్తీకమాసం చివరోజైన శుక్రవారం పోలి పాడ్యమి సందర్భంగా ప్రవహించే నది తీరాన గంగలో అరటి డొప్పలో దీపాలు వెలిగించి నదిలో వదిలి పెట్టడం పుణ్యఫలం అని భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత, శ్రీరామ కోటి భక్త సమాజం సంస్థ వ్యవస్థాపక, అధ్యక్షులు రామకోటి రామరాజు అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పాండవుల చెరువులో అరటి డొప్పలో దీపాలు వెలిగించి కుటుంబ సమేతంగా పాల్గొని వదిలి పెట్టి భగవంతుణ్ణి వేడుకున్నామ్మ న్నారు. కోటి పుణ్యాల ఫలితమే ఈ కార్తీకమాసం అన్నారు. ఈ మాసంలో దీపారాధన చాలా శ్రేష్ఠమైదన్నారు. పోలి పాడ్యమి సందర్భంగా నది తీరానా దీపాలు వదలడం చాలా శ్రేష్టం అన్నారు.

## పురోహితుల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించిన వారిపై చర్యలు తీసుకోవాలి

**పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేసిన పురోహితుల సంఘం**



**రామన్నపేట అక్షిత ప్రతినిధి** పురోహితుల పట్ల దురుసుగా మాట్లాడి, అసభ్యకరంగా ప్రవర్తించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. మండలంలోని పల్లపోలు రమణ, జీడి సారయ్య అనే ఇద్దరు వ్యక్తులు బ్రాహ్మణులను కించపరుస్తూ హేళన చేస్తూ అవమానపరుస్తూ నానా బూతులతో పాటలు పాడుతూ, బ్రాహ్మణుల మనోభావాలను దెబ్బతీస్తూ పాటలు పాడినందున వీరిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని స్థానిక పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో పురోహితులు చలమల్ల ధనుంజయ, పసునూరి నిత్యానందం, అపం పృథ్వీరాజ్, జిల్లా అంజయ్య, పెండ్యం హరినాథ్, మిరియాల కార్తీక్, రవ్వ పాండు, చక్రవర్తుల గోపాలం, జల్ల నిరంజన్, విద్యాసాగర్, తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థలకు పార్టీ శ్రేణులు సిద్ధంగా ఉండాలి

**పాగర్తి సుధాకర్**



**ఖమ్మం/అక్షిత బ్యూరో :** భారతీయ జనతా పార్టీ నేలకొండపల్లి మండల అధ్యక్షులు పాగర్తి సుధాకర్ మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు వచ్చిన పార్టీ కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని పిలుపు నిచ్చారు.బూత్ స్థాయిలో పార్టీ నిర్మాణం పటిష్టం గా ఉండేటట్లు మండల పార్టీ నాయకులకు దిశా నిర్దేశం చేశారు. నాయకులు ఆయా గ్రామాల్లో స్థానికంగా ఉండి ప్రజా సమస్య లపై పోరాడి సమస్య పరిష్కారానికి కృషి చెయ్యాలని గ్రామ పంచాయతీ లకు నిధులు కేంద్రం నుంచి వచ్చేవేనని అన్నారు.ప్రతి కార్యకర్త కేంద్ర ప్రభుత్వ పథకాలు ప్రజలకు అర్థమయ్యేలా వివరించాలని సూచించారు సమావేశం లో బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి మల్లెబోయిన గోవింద రావు నాయకులు సయ్యద్ మోహినూద్దీన్ పిట్టల సూరిబాబు తంగెళ్ల సతీష్ కందరబోయిన గోపి ఎలిగేటి నర్సింహారావు దేశబోయిన వేణుబాబు ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులు అగ్రీ క్లినిక్ సేవలు వినియోగించుకోవాలి

### లీగల్ సెల్ సభ్యులు కానుగంటి శ్రీశైలం



రామన్నపేట అక్షిత ప్రతినిధి మండల కేంద్రంలోని రైతు వేదిక నందు లీగల్ సర్వీసెస్ అధ్వర్యంలో ఆగ్రీ క్లినిక్ (వ్యవసాయ న్యాయ సహాయ సలహా కేంద్రం) సేవలను వినియోగంచుకోవాలని అన్నారు. ఈ క్లినిక్ నందు లీగల్ సర్వీసెస్ నుండి కానుగంటి శ్రీశైలం హాజరై మాట్లాడుతూ ఇక్కడ రైతులకి కావలసిన భూ చట్టాలు, వయో వృద్దులు సంక్షేమం, వ్యవసాయ అనుబంధ న్యాయ సలహాలు అందిం చడం జరుగుతుందని అన్నారు. ఏదైనా సమస్యలు ఉన్న ప్రతి మంగళవారం, శుక్రవారాలలో ఇక్కడ క్లినిక్ నందు అందు బాటులో ఉండనున్నట్లు, రైతు హాజరవడానికి అవకాశం ఉన్నట్లు తెలిపారు.

## కబడ్డీ క్రీడలను ప్రారంభించిన ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి



పటాన్‌చెరు అక్షిత ప్రతినిధి. క్రీడల ద్వారా మానసిక ఉల్లాసం శారీరక దృఢత్వం లభిస్తుందని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. పటాన్‌చెరు మండల పరిధిలోని భానూరు గ్రామంలో ఆర్కే స్పోర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అండర్ 14, అండర్ 17 కబడ్డీ పోటీలను శుక్రవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భ ంగా ఆయన మాట్లాడుతూ..పటాన్‌చెరు నియోజకవర్గంలో క్రీడల అభివృద్ధికి ఎల్లప్పుడూ సంపూర్ణ సహకారం అందిస్తున్నా మని తెలిపారు. వివిధ క్రీడా పోటీల్లో జిల్లా,రాష్ట్ర,జాతీయ స్థాయి పోటీలకు వేదికగా నిలుస్తూ క్రీడాకారులకు అండగా ఉంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఐ విజయ్ కృష్ణ,సీనియర్ నాయకులు దశరథ్ రెడ్డి,వెంకట్ రెడ్డి, పెద్దాపురం నరసింహ,గోపాల్, కార్యక్రమ నిర్వాహకులు రామకృష్ణ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## రేపు మియాపూర్ లక్ష్మి నగర్ కాలనీలో మెగా ఉచిత వైద్య శిబిరం..

PRASADS FOUNDATION
MIYAPUR: HYDERABAD

శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి.. మియాపూర్ డివిజన్ పరిధిలోని లక్ష్మీ నగర్ కాలనీలో ప్రసాద్స్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో నవంబర్ 23 తారీఖు ఆదివారం రోజున ఉదయం 9 గంటల నుంచి మెడి కోవర్ హాస్పటల్ వారి సౌజన్యంతో మెగా ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నారు. ఈ శిబిరంలో గుండె,జనరల్, క్యాన్సర్ , గైనకాలజిస్ట్ , పిడి యాట్రిక్, కంటి పరీక్షలు, దంత వైద్య శిబిరం, ఈసీజీ , 2డి ఎకో , బీపీ , రక్త పరీక్షలు, షుగర్, కాన్సర్ సంబంధించిన ఉచిత పరీక్షలు నిర్వహిస్తారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రసాద్స్ ఫౌండేషన్ చైర్మన్ డి ఎస్ ఆర్ కె ప్రసాద్, చీఫ్ కోఆర్డినేటర్ లీలా ప్రసాద్ లు విలేఖరుల సమావేశంలో తెలిపారు.

# ఉద్యానం.. కబ్జా చేస్తే కటకటాలే...

**సీతారామపురం కాలనీ భూ అక్రమణలపై గూడెం ఉక్కుపాదం**

**భూములను కొట్టేయడానికి ఎవరైనా ప్రయత్నిస్తే కఠిన చర్యలు**

**ఇకపై ఇటువంటి ఉదంతాలు కనిపించకూడదు**

**డిప్యూటీ కమిషనర్ నీటిపారుదల శాఖ డి.ఈ. తహశీల్దార్లకు అక్రమణాలు తొలగించాలని ఆదేశాలు**

**పట్టణ ప్రజలకు అండగా నేనుంటా**

**ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**



పటాన్‌చెరు అక్షిత ప్రతినిధి. పటాన్‌చెరు పట్టణంలోని సీతారామపురం కాలనీలో చోటు చేసుకుంటున్న భూమి ఆక్రమణలపై పూర్తిస్థాయి సర్వే నిర్వహించి,కబ్జాదారులపై ఉక్కుపాదం మోపుతామని పటాన్‌చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. శుక్రవారం పటాన్‌చెరు డివిజన్ పరిధిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాల యంలో జిహెచ్ఎంసి, రెవెన్యూ,నీటి పారుదల శాఖ అధికారులతో ఎమ్మెల్యే సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండు దశాబ్దాల క్రితం పటాన్‌చెరు డివిజన్ పరిధిలో ఏర్పాటు చేసిన సీతారామపురం కాలనీలో గత కొన్ని సంవత్సరాలుగా అంతర్గత రహదారులు,పార్కులు,ప్రార్థన స్థలాలు కబ్జాలకు గురవుతున్నాయని స్థానికులు ఫిర్యాదులు చేయడం జరిగిందని తెలిపారు. కాలనీని ఏర్పాటు చేసిన డెవలపర్లు ప్రభుత్వానికి రిజిస్టర్ చేయవలసిన రహదారులు,ప్రార్థన స్థలాలు, పార్కుల స్థలాలను సైతం బై నెంబర్లు వేసి రిజిస్ట్రేషన్లు చేస్తున్న విషయం తన దృష్టికి వచ్చిందని తెలిపారు. చివరకు కాలనీ సరిహద్దులలో గల చెరువులు, కాలువలను సైతం ఆక్రమించి ప్లాట్లు అభివృద్ధి చేస్తున్నారని ఆయన అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. 1998 వ సంవత్సరంలో మొదటి లేఔట్ తో ప్రారంభించి నేటి వరకు మూడు లేవుట్లుగా తయారు చేయడం జరిగిందని తెలిపారు. రాబోయే రోజుల్లో ప్రజలకు ఇబ్బందులు తలెత్తి అవకాశాలు ఉన్నందున పూర్తి స్థాయిలో సర్వే నిర్వహించి ఆక్రమణలపై ఉక్కు పాదం మోపాలని అధికారులను ఆదేశించారు. కబ్జాలకు కారకులైన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేసి జైలుకు పంపాలని సూచించారు. ఈ సమావేశంలో ఎమ్మార్వో రంగారావు,జిహెచ్ఎంసి డిప్యూటీ కమిషనర్ సురేష్,నీటి పారుదల శాఖ డిఈ రామస్వామి,తదితరులు పాల్గొన్నారు.

## టీఎన్జీవోస్ యూనియన్ ఉద్యోగుల సమస్యల సాధన సభ పోస్టర్ ఆవిష్కరణ



హనుమకొండ అక్షిత ప్రతినిధి: హనుమకొండ జిల్లా కలెక్టరేట్లోని టీఎన్జీవో భవన్లో టీఎన్జీవో యూనియన్ ఆధ్వర్యంలో నవంబర్ 28 నాడు జరగనున్న ఉద్యోగుల సమస్యల సాధన సభ పోస్టర్ ఆవిష్కరణ ఉమ్మడి జిల్లా టీఎన్జీవో నేతలు ఆవిష్కరించడం జరిగినది. ఈ సందర్భంగా హన్మకొండ జిల్లా అధ్యక్షులు ఆకుల రాజేందర్ మాట్లాడుతూ కేంద్ర సంఘం నేతలు మారం జగదీశ్వర్ ప్రధాన కార్యదర్శి ఎస్ ఎం ముజీబ్ నేతృత్వంలో రాష్టంలోనే మొదటిసారిగా ఉమ్మడి జిల్లా హనుమకొండ జిల్లా కేంద్రంగా ఉద్యోగుల సమస్యల సాధన సభ పెడుతున్నామని ఈ సభకు ఉమ్మడి జిల్లా లోని ఆరు జిల్లాల నుంచి పెద్ద సంఖ్యలో ఉద్యోగులు హాజరు కావాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిలా ఉద్యోగులు పనిచేస్తూ సంక్షేమ పథకాల అమల్లో మరియు రాష్ట్ర అభివృద్ధిలో కీలకంగా పనిచేస్తున్న ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉద్యోగులు కూడా ప్రజల్లో భాగమే వారి సమస్యలను కూడా బాధ్యత ప్రభుత్వంపై ఉందని పేర్కొన్నారు. వరంగల్ జిల్లా అధ్యక్షులు గజ్జెల రామ్ కిషన్ మాట్లాడుతూ ఉద్యోగుల సమస్యల సాధన సభ కు కింది స్థాయి ఉద్యోగుల నుంచి సమస్యల పరిష్కారం కొరకు మాపై చాలా ఒత్తిడి ఉంది అని పేర్కొంటు ఉద్యోగులు పెద్ద సంఖ్యలో రావాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వంపై పూర్తి విశ్వాసం ఉందని, మా సమస్యలు ప్రభుత్వం పరిష్కరిస్తుందని నమ్మకం ఉందని పేర్కొన్నారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాల నుంచి పెద్ద సంఖ్యలో హనుమకొండ సభకు తరలివస్తామని అన్నారు. ములుగు జిల్లా అధ్యక్షులు పోలురాజు మాట్లాడుతూ ఉద్యోగులకు సంబంధించిన అనేక ఆర్థిక, ఆర్థికేతర సమస్యలు ఎన్నో రోజుల నుంచి పెండింగ్ లో ఉన్నాయాని వాటిని వెంటనే పరిష్కరించానే డిమాండ్ తో ఉద్యోగుల సాధన సభ పెడుతున్నామని ఇట్టి సభకు ములుగు జిల్లా నుంచి పెద్ద సంఖ్యలో ఉద్యోగులు వచ్చేలా కార్యాచరణ రూపొందిస్తున్నామని పేర్కొన్నారు. పెండింగ్ సమస్యలను పరిష్కరించే దిశగా ప్రభుత్వం అడుగులు ఉండాలని అన్నారు పెన్షనర్ల సంఘం అధ్యక్షులు సర్వర హుస్సేన్ మాట్లాడుతూ పెన్షనర్లు కూడా ఈ సభ కు పెద్ద సంఖ్యలో హాజరు అవుతామని , పెన్షనర్ల పెండింగ్ బిల్లులు చెల్లించాలని ప్రభుత్వన్నీ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నేతలు బైరీ సోమయ్య, గాజె వేణుగోపాల్,మేడి చైతన్య,వెంకన్న, గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## రసాయన శాస్త్రంలో శివకృష్ణకు పీహెచ్ డీ



పటాన్‌చెరు అక్షిత ప్రతినిధి. హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ సైన్స్,రసాయన శాస్త్ర విభాగం పరిశోధక విద్యార్థి శివకృష్ణ ముచ్చుకాయల డాక్టరేట్ కు అర్హత సాధించారు. 'సెమీ-సాలిడ్, లిక్విడ్ డోసేజ్ ఫార్ములేషన్ల కోసం మల్టీవియారిట్ విధానాన్ని ఉపయో గించి గ్రీన్ క్రోమా టోగ్రాఫిక్ పద్ధతుల అభివృద్ధి'పై ఆయన అధ్యయనం చేసి,సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు. ఈ పరిశోధనకు మార్గదర్శనం వహిస్తున్న గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ రసాయన శాస్త్ర విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ విష్ణు నందిమల్ల శుక్రవారం విడుదల చేసిన ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు. బీటామెథాసోన్ డిప్రొపియోనేట్, కెటోకానజోల్,ఫ్లూసినోలోన్ అసిటోనైడ్,మైకోఫెనోలేట్ మోఫిటిల్ విశ్లేషణ కోసం డిజైన్ ద్వారా నాణ్యత సూత్రాల ఆధారంగా పర్యావరణ అనుకూలమైన, ఖచ్చితమైన, సమయానుకూలమైన క్రోమాటోగ్రాఫిక్ పద్ధతులను డాక్టర్ శివకృష్ణ అభివృద్ధి చేసినట్టు ఆయన పేర్కొన్నారు. ఈ పద్ధతులు అశుద్ధ ప్రొఫైలింగ్, స్థిరత్వ పరీక్ష,మిశ్రమ పరీక్ష విశ్లేషణలో మెరుగుదలను అందించడమే గాక,ప్రమాదకర ద్రావకాల తగ్గింపు,ఖర్చు, విశ్లేషణ సమయాన్ని అనుమతి స్తాయన్నారు. అన్ని పద్ధతులు యూఎస్ పీ,ఐసీహెచ్ మార్గదర్శకాల ప్రకారం ధృవీకరించబడడమే గాక,గ్రీన్ అనలిటికల్ మెట్రిక్ లను ఉపయోగించి అంచనా వేసి,వాటి పర్యావరణ స్థిరత్వాన్ని నిర్ధారించినట్టు తెలియజేశారు. ఈ అధ్యయనం ఎల్సీ-ఎంఎస్ ఉపయోగించి తెలియని ఒత్తిడి మలినాలను కూడా గుర్తించడమే గాక,అభివృద్ధి చెందిన పద్ధతుల దృఢత్వం,స్థిరత్వాన్ని సూచించే సామర్థ్యాన్ని బలోపేతం చేశాయన్నారు. డాక్టర్ శివకృష్ణ సిద్ధాంత వ్యాసం పీహెచ్.డీ. పట్టాకు అర్హత సాధించడం పట్ల గీతం హైదరాబాదు అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు,గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, స్కూల్ ఆఫ్ సైన్స్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.రెజా,రసాయన శాస్త్ర విభాగాధిపతి డాక్టర గౌసియా బేగం,పలు విభాగాల అధిపతులు,అధ్యాపకులు, సిబ్బంది తదితరులు అభినందించినట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.